గుప్పుమంటున్న గుడుంబా..

- మత్తులో చిత్తవుతున్న యువత...
- మూడు పువ్వులు ఆరు కాయలుగా గుడుంబా వ్యాపారం....
- చిన్న వయసులోనే విడోలుగా మారుతున్న మహిళలు....
- స్పష్టంగా కనిపిస్తున్న అధికారుల పర్యవేక్షణ లోపం....
- అమ్మోనియంతో గాల్లో కలిసిపోతున్నాయి ప్రాణాలు....
- బైండోవర్ కేసులు నమోదు చేసినా.. ఆగని నాటుసారా తయారీ....



మణుగూరుబీ నవంబరు 12 (విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో గుడుంబా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. నియోజకవర్గంలోని పలు మండలాల్లో గ్రామాల్లో బెల్టుషాపులలో సైతం నాటుసారా విక్రయిస్తున్నట్టు సమాచారం. బెల్ట్ షాప్ నిర్వాహకులు. మండలంలో దాదాపుగా ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో నాటుసారా దుకాణాలు వెలిశాయి.ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రలలో రోజుకి వందల సంఖ్యలో గుడుంబా తయారు చేసి మండలాల్లోని కొన్ని గ్రామాలతో పాటు ఆంధ్రా సరిహద్దు ప్రాంతమైన బూర్గంపాడు మండలం నుంచి ఆంధ్ర రాష్ట్రనికి సైతం ఈ గుడుంబా తరలిస్తున్నారు.పలువురు గుడుంబా తయారు చేస్తూ పట్టుబడి కేసులలో ఇరుక్కుని బయటకు వచ్చి మళ్లీ ఇదే తంతు కొనసాగిస్తూ నాటుసారా తయారు చేయడం మాత్రం ఆపడం లేదు. ప్రభుత్వ యంత్రాంగం నాటు సారాయి వ్యాపారంపై కఠిన చర్యలు తీసుకుంటామనీ హెచ్చరిస్తున్న అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల నాటు సారాయి తయారీ జోరుగా సాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో ప్రధానంగా బూర్గంపాడు, అశ్వాపురం మణుగూరు పినపాక కరకగూడెం ఆలపల్లి గుండాల గ్రామాలలో నాటు సారా వ్యాపారం అధికంగా తయారు అవుతుందని సమాచారం. సారా తయారుకు అలవాటు పడిన వారు నాటుసారా తయారీ వృత్తి చేయకుండా ఉండేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి రుణ సదుపాయం ఇప్పించి ఇతర వృత్తులు చేసుకోవాలని ఆదేశిధించినప్పటికీ కొందరు.. గుట్టుచప్పుడు కాకుండా గుడుంబా తయారు చేస్తూ పలు గ్రామాలలో యదేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు. కరోనా సమయంలో మందుబాబులకు ఉహించని విధంగా మందు షాపులు బంద్ అవటంతో మందు బాబులు ప్రియులు గుడుంబా బాట పట్టారు. ఒకానొక టైంలో దాదాపుగా కనిపించకుండా పోయిన గుడుంబా తయారీ మరల కరోనా పుణ్యమా అంటూ మళ్లీ పునరావృతమవుతున్నాయి. ఇదే అదునుగా భావించిన గుడుంబా వ్యాపారులు గుడుంబా కు మంచి డిమాండ్ పెరగడంతో గతంలో చేసిన వారంతా మరల గుడుంబాను గుప్పుమనిపిస్తున్నారు. వైన్ షాపుల రూ,150 నుంచి వందలు డబ్బులు ఖర్చు పెట్టలేని మద్యం ప్రియులు గుడుంబా ఒక గ్లాస్ 20 రూపాయలకే రావడంతో ఎక్కువగా బానిసలవు తున్నారు. ఇదే అదునుగా భావించిన గుడుంబా వ్యాపారులు విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారు. కాల కోట విష పదార్థాలయినా యూరియా, క్లోరోఫామ్, అమ్మోనియం లాంటివి వాడటం వలన నాటుసారాకు బానిసలై బాధితులు అనారోగ్యంతో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.

చిన్న వయసులోనే గుడుంబా బానిసలై యువత చెడు మార్గంలో ప్రయాణిస్తూ ప్రాణాలు కోల్పోతున్నారు. ఆబ్కారీ అధికారులు గుడుంబా తయారీ దారులను పట్టుకున్న అప్పటికి బైండోవర్ చేయకపోవడం వలన విచ్చలవిడిగా రెచ్చిపోతున్నారు.ఇప్పటికైనా ఆబ్కారీ అధికారులు మండలాల్లో విస్తృత తనిఖీలు చేసి గుడుంబా తయారీ అరికట్టాలని గుడుంబా తయారు చేస్తూ దొరికిన వారిని బైండోవర్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

నా ప్రమేయం లేకుండానే విడాకులు ఇచ్చారు...

- బానోత్ గాయత్రి ఆరోపణ...

మణుగూరు నవంబర్ 12 (విజయం న్యూస్): నా ప్రమేయం లేకుండా నా భర్త నాకు విడాకులు ఇచ్చారని భానోత్ గాయత్రి అనే మహిళ ఆరోపించింది. నాలుగు సంవత్సరాల క్రితం

విలేకరులతో మాట్లాడుతున్న బానోత్ గాయత్రి

మణుగూరు మండలానికి చెందిన బానోత్ శివకుమార్‌తో నా వివాహ జరిగిందని ఆమె తెలిపింది. కొంతకాలం తర్వాత నా భర్త అత్తమామలు ఆడపడుచు అదనపు కట్నం కోసం నన్ను చిత్రహింసలు పెట్టారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో తాను ప్రాణ భయంతో సుమారు ఎనిమిది నెలల క్రితం వారికి దూరంగా ఉంటే మనసు మారుతుందని తాను పుట్టింటికి వెళ్ళిపోయానని తెలిపింది. ఇదే క్రమంలో తన భర్త తన నుండి విడాకులు పొందినట్లు సమాచారం అందిందని తెలిపింది. తనకు ఎటువంటి సమాచారం లేకుండా విడాకులు ఎలా మంజూరు అయ్యాయని తాను అవాక్ అవ్వడం జరిగిందని తెలిపింది. దీంతో తాను తన కుటుంబ సభ్యులు అశ్వాపురం పోలీసులను ఆశ్రయించామన్నారు. తన భర్త భద్రాచలం మొబైల్ కోర్టు నుండి విడాకులు తీసుకున్నట్లు కాగితాలు సృష్టించారని ఆమె ఆరోపించింది. తన ప్రమేయం లేకుండా విడాకులు తీసుకున్న భర్తపై అందుకు సహకరించిన వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆమె వేడుకుంటుంది. అలాగే స్త్రీ అభ్యుదయవాదులు రాజకీయ పార్టీల వారు అధికారులు సహకరించాలని కోరింది. తన ప్రమేయం లేకుండా మంజూరైన విడాకులను రద్దుచేసి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తోంది.

చేరో వైపు.. చేరో కాంత

- ఖమ్మం రూరల్ లో ఎమ్మెల్యే, కొండపల్లిలో సతీమణి...
- మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూత
- ఒక్క రోజే 111కుటుంబాలకు రూ.11.10లక్షల సహాయం

కూసుమంచి, విజయం న్యూస్: ఒకవైపు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, మరోవైపు ఆయన సతీమణి ఒక్కొక్కరు ఒక్కొక్క మండలంలో పర్యటిస్తూ కనిపించిన వారి కల్లా సాయం చేస్తూ ఉన్నారు. నేటి రోజుల్లో సాయం చేయడానికి వెనకడుగు వేసే తరుణంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పెద్ద సంఖ్యలో మృతుల కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆర్థిక సాయం చేస్తూ ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్నారు. శనివారం ఒక్కరోజే రెండు మండలాల్లో 111

మంది కుటుంబాలకు రూ.11.10లక్షలను పంపిణి చేశారు.

ఖమ్మం రూరల్‌లో: ఖమ్మం రూరల్ మండలం లోని పలు గ్రామాల్లో పర్యటించి,వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన 68 కుటుంబాలను పరామర్శించి రూ.10,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సహాయం చేశారు.ఖమ్మం రూరల్ మండలం అరేకొడు తండాలో బాణోత్ జాంకీ, కాచిరాజుగూడెంలో అద్దంకి తిరపమ్మ, ఎంవీ పాలేంలో సిరిగద్ది భద్రమ్మ,దోమకొండ విజయ లక్ష్మి, గుర్రం హుస్సేన్,పడిగల తిరుపతమ్మ,రెంటాల వెంకమ్మ, బేతంపూడి అచ్చమ్మ,పంగ సత్తయ్య గూడూరుపాడులో బండి రోశయ్య, మార్తి పుల్లమ్మ, భట్టు నాగయ్య పల్లేగూడెంలో యలక నాగేశ్వరరావు, చెన్నం శ్రీను, రెడ్డిపల్లిలో అనసూరి హరిభార్గవ్, సత్యనారాయణ పురం, కొర్ర రవి మోహన్, చిన్న తండాలో బాణోత్ శాంతి గ కుటుంబ బాగోగులను తెలుసుకొని,వారికి భరోసా కల్పించి,ఈ 17 కుటుంబాల సభ్యులకు రూ. 10,000 చొప్పున ఆర్థిక సహయాన్ని అందించారు.

నేలకొండపల్లిలో:
వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన 43 కుటుంబాలను ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సతిమణి విజయమ్మ నేలకొండపల్లి మండలంలో ప్రతి గ్రామంలో పర్యటించి ప్రతి మృతిని కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆర్థిక సహయాన్ని అందించారు. నేలకొండపల్లి మండలం ముఠాపురంలోని మేదరమెట్ల వినయ్, తేజవత్ లగుపతి, రాజేశ్వపురం నుంచి వడ్లముడి నగరత్న%శీ%, శంకర గిరి తండాలో బానోత్ సరస్వతి, చెన్నారంలో అరవపల్లి రాజయ్య, బండ్ల పుల్లయ్య, మంద్రాజు పల్లిలో నూతలపాటి వెంకట్రావమ్మ, షేక్ లాల్ అహ్మద్, పల్లెపొంగు బొందమ్మ, రామచంద్రాపురంలో పన్నబోయిన లింగయ్య, పైనంపల్లి కుక్కల కమలమ్మ, షేక్ జాన్ బీ, లిక్కి మల్లయ్య, అజయ్ తండలో బానోత్ కాంతారావు, తిరుమలాపురం తండాలో బానోత్ బద్రి, చెరువు మాదారంలో నందిగామ పుల్లమ్మ, పగిడికత్తుల భద్రమ్మ, సూరేపల్లి నాగమ్మ రాయిగూడెంలో తేనె రామయ్య,వెన్నబోయిన నాగమ్మ, నంబూరి పిచ్చమ్మ, కాలంగి వీరమ్మ, పందిటి విజయలక్ష్మి, అప్పలనర్సింహపురంలో ముద్ర

బోయిన నాగమ్మ, కట్టుకాచారంలో అల్లి లలిత, మంగాపురం తండాలో బానోత్ మౌనిక,శ్రీను,లావూరి లాలమ్మ, నాచేపల్లిలో రేగళ్ళ రామతులిశమ్మ, నేలకొండపల్లి తిమ్మిడి కోటయ్య,ఈదబోయిన మల్లయ్య,గుర్రం రామదాసు,కేసుపాక రామదాసు,శీలం వెంకటేశ్వర్లు, తురక శ్రీను ముజ్జుగూడెంలొ ఉన్నం వెంకటనర్సమ్మ, ఐతన బోయిన కోటమ్మ గువ్వలగూడెంలో షేక్ రంజాన్ , అరెగూడెంలో ముద్రబోయిన నాగమ్మ, కోనాయిగూడెంలో కొలికపొంగు తిరపమ్మ, అమ్మగూడెంలో అడపాల దామమ్మ, నాచేపల్లిలో పచ్చ నాగేశ్వరరావు, ఎర్ర అనసూర్య కుటుంబాలను పరామర్శించి, ఓదార్చి,మనో ధైర్యాన్ని కల్పించారు.

కాంగ్రెస్‌కు షాక్.. టీఆర్ఎస్‌లో చేరిన ఆ నేత కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాములు నాయక్

కారేపల్లి నవంబర్12 (విజయం న్యూస్): కారేపల్లి మండలం ఏర్రబొడు సర్పంచ్ కుర్సం సత్యనారయణ టిఆర్ఎస్‌లో చేరారు. ఖమ్మం క్యాంప్

కార్యాలయంలో వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ సమక్షంలో సర్పంచ్ కాంగ్రెస్ పార్టీని వీడి గులాబీ కండువా కప్పుకున్నారు. సర్పంచ్‌నీ ఎమ్మెల్యే ఆహ్వానిస్తూ, పార్టీలో సముచిత గౌరవం ఇస్తామన్నారు. పార్టీ విధానాలు, సీఎం కేసిఆర్, ఎమ్మెల్యే విధానాలు, పని తీరు నచ్చి, టిఆర్ఎస్‌లో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాంబాబు అజ్మీర వీరన్నలు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, వైస్ చైర్మన్ దరావత్ మంగిలాల్, సొసైటీ డైరెక్టర్ అడ్డుగోడ ఐలయ్య, కారేపల్లి సంత ఛైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, ఎంపీటీసీ పెద్ద బోయిన ఉమాశంకర్, సర్పంచ్‌లు మాలోత్ కిషోర్, భూక్యా రంగారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్, నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, నర్సింగ్ శ్రీనివాస్, అదపా పుల్లారావు, బత్తుల శ్రీనివాసరావు, దమ్మలపాటి ప్రసాద్, ఈదర కోటేశ్వరరావు, శివరాత్రి అచ్చయ్య, మండల మండల యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, యూత్ ప్రధాన కార్యదర్శి బానోత్ కోటి, యూత్ ఉపాధ్యక్షుడు గుగులోత్ హరు, గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ వీరన్న (చక్రం), మాత్రు జూపల్లి రాము, యువజన నాయకులు భూక్యా రాంకిషోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూముల ఆక్రమణ, పోడు వ్యవసాయాన్ని అనుమతించేది లేదు

- సమీక్షా సమావేశంలో కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం, నవంబర్ 12: క్రొత్తగా అటవీ భూముల అక్రమణ, పోడు వ్యవసాయానికి అనుమతించేది లేదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్‌లో రెవిన్యూ, పోలీస్, అటవీ అధికారులతో పోడు భూముల సర్వే ప్రక్రియ, అటవీ భూముల పరిరక్షణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చట్ట ప్రకారం ఇదివరకే ఆక్రమణలో ఉన్న వారికి మాత్రమే సర్వే చేసి, ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు జారిచేయుట జరుగుతుందని అన్నారు. కొన్ని గ్రామాల్లో క్రొత్తగా పోడు చేస్తే పట్టాలు ఇస్తారనే భావన ఉందని, ఇది పూర్తిగా తప్పని ఆయన తెలిపారు. కొత్తగా పోడు చేస్తే, వారికి మంజూరయిన పట్టాలు రద్దు చేస్తామని, రైతుబంధు పథకాన్ని ఆపేస్తామని కలెక్టర్ అన్నారు. ఇట్టివారిపై పోలీస్ కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, వారి భవిష్యత్తు పాడవుతుంది కలెక్టర్ హెచ్చరించారు. అడవులను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదని, అడవుల సంరక్షణతోనే పర్యావరణ సమతుల్యత ఉంటుందని ఆయన తెలిపారు. క్రొత్రగా పోడు చేస్తే వెంటనే సమాచారం అందించే బాధ్యత క్రొత్త

పంచాయితీరాజ్ చట్టం ప్రకారం ఆయా గ్రామాల సర్పంచ్ లపై ఉందని కలెక్టర్ అన్నారు. ఇదివరకే ఆక్రమణలో ఉండి, హక్కుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి భూముల సర్వే ప్రక్రియ జరుగుతుందని, ఈ నెలాఖరులోగా సర్వే, గ్రామ సభల నిర్వహణ పూర్తిచేసి ఆర్వోఎఫ్ఆర్ పట్టాల జారీకి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. జిల్లాలో 94 గ్రామ పంచాయతీల్లోని 132 ఆవాసాల్లో హక్కుల కోసం 18295 దరఖాస్తులు వచ్చినట్లు, శుక్రవారం నాటికి 14,430 దరఖాస్తులు పరిశీలన పూర్తయినట్లు, మిగులు దరఖాస్తుల పరిశీలన, గ్రామ సభల నిర్వహణ నెలాఖరులోగా పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, అదనపు డిసిపి డా. షబరీష్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్ పాల్గొన్నారు.

విజయం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
జిల్లా అనుబంధం

ధరణి పీఎం-33 మాడ్యూల్ దరఖాస్తులను వేగంగా పరిష్కారించండి

ఖమ్మం, నవంబర్ 12: ధరణి టీఎం-33 మాడ్యూల్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో తహసీల్దార్లతో ధరణి టీఎం-33 దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మిస్సింగ్ ఎక్వెంట్ కరెక్షన్‌కు సంబంధించి దరఖాస్తులు పరిష్కారానికి పెండింగులో ఉన్నట్లు తెలిపారు. రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన వారి దరఖాస్తుల ఆమోదానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఆయన అన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలని తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లాలోని తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ రవిచంద్రను సత్కరించిన ఉపాధ్యాయులు

- రంగసాయిపేట టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎంపీ వద్దిరాజు
- సొసైటీకి అండగా ఉంటానని హామీనిచ్చిన ఎంపీ రవిచంద్ర

(వరంగల్-విజయం న్యూస్): నగరంలోని రంగసాయిపేట టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఘనంగా సత్కరించింది.ఎంపీ శనివారం వరంగల్ వచ్చిన సందర్భంగా సొసైటీకి నూతనంగా ఎన్నికైన కార్యవర్గం తమ కార్యాలయానికి ఆహ్వానించి పూలమాలతో ఆత్మీయ స్వాగతం పలికి శాలువాతో సత్కరించింది.ఈ

సందర్భంగా సొసైటీ అధ్యక్షులు సదానందం, ప్రధాన కార్యదర్శి జడల శ్రీనివాస్,కోశాధికారులు మహేశ్వర్, గౌరీశంకర్, గౌరవాధ్యక్షులు రవీందర్, సంయుక్త కార్యదర్శి నరసింహాస్వామి,సంతోష్ తదితరులు ఎంపీతో ఇష్టాగోష్ఠి జరిపారు.సొసైటీ కార్యాలయంపై అంతస్తు నిర్మాణానికి సాయం చేయాల్సిందిగా ఉపాధ్యాయులు కోరగా, తప్పకుండా సాయపడ్తానని వద్దిరాజు హామీనిచ్చారు,నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

దళారులకు ధాన్యం అమ్మవద్దు

- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మెచ్చా

అశ్వారావుపేట నవంబర్12(విజయం న్యూస్): దళారులకు ధాన్యం అమ్ము వద్దని కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రంపై చిన్న చూపు చూసినప్పటికీ మనకు అండగా మన ప్రభుత్వం ఉందన్నారు ఎమ్. ఎల్.ఎ మెచ్చా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల కేంద్రంలో గల మార్కెట్ యార్డ్ నందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ప్రసంగించారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకోవాలని రైతులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు అలాగే తుకాలు వేసిన ధాన్యం బస్తాలను తరలించి వారం

రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ,మండల పార్టీ అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు ,ఎంపీపీ సోయం ప్రసాద్ ,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు , కోయ్యాల అచ్యుత్ రావు ,సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు ,ఉప సర్పంచ్ దారా యుగంధర్ ,వార్డ్ మెంబర్ పగడాల రాంబాబు ,టౌన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు యార్లగడ్డ బాబు , అబ్దుల్ జిన్నా , తిరువీధుల జేమ్స్ ,బోలికొండ ప్రభాకర్ ,బోగెం సత్యం ,పానుగంటి చిట్టి బాబు ,గాజుబోయిన యేసు బాబు ,ఉయ్యాల లక్ష్మణ్ రావు ,బొజ్జ రమేష్ , పండురి వీరబాబు ,సగసాని నాగరాజు ,డేవిడ్ ,రూపా రాంబాబు ,సంగశాని రాంబాబు ,చిరంజీవి ,ఉజ్వల శివ కుమార్, ముత్తేశ్వరరావు ,తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ఏన్కూరు, నవంబర్ 12(విజయం న్యూస్): రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన ఇది. హైదరాబాదులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏన్కూరుకు చెందిన తాళ్లూరి సాయి(28) మృతి చెందాడు. సాయికి ఏడాది క్రితమే వివాహమైంది.

సాయి హైదరాబాదులోని అరబిందో ఫార్మాసిటీలో ఉద్యోగం చేస్తున్నాడు. ద్విచక్ర వాహనంపై వస్తున్న సమ యంలో లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు దీంతో కుటుంబం విషాదంలో మునిగిపోయింది.

మంత్రి పువ్వాడను కలిసిన
వర్తక సంఘం నూతన పాలకవర్గం

(ఖమ్మం-విజయం న్యూస్): ఖమ్మం వర్తక సంఘం నూతన పాలకవర్గం శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ని గౌరవ అధ్యక్షుడు మెళ్ళ చెరువు వెంకటేశ్వర్లు అధ్వర్యంలో మంత్రి పువ్వాడను మర్యాద పూర్వకంగా కలి

శారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, కార్యదర్శి మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షులు సోమ నరేష్, సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణయ్య, కోశాధికారి తల్లాడ రమేష్, ec సభ్యులు సుందర్ రావు, పాయల నాగేశ్వరరావు, వేణు గోపాల్ రావు, ఎన్ శేషగిరి రావు, విడాల శ్రీనివాసరావు, మిర్చి శాఖ అధ్యక్షుడు మాటేటి నాగేశవరరావులను మంత్రి పువ్వాడ అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఐఎఫ్టీయూ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

తిరుమలాయపాలెం, నవంబర్ 12 (విజయం న్యూస్): తిరుమలాయపాలెం: శనివారం కార్మిక రైతు విధానాలను కాలరాస్తూ దేశంలో ఉన్న పరిశ్రమలను భూములను, ప్రైవేట్ వ్యక్తులకు బహుళ జాతి కంపెనీలకు తాకట్టు పెట్టే విధానాలను ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఉన్నదని ఈ పర్యటనను వ్యతిరేకిస్తూ అడ్డుకోవడానికి వెళుతున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ నాయకులు ఆవునూరి మదన్న, తుపాకుల నాగేశ్వరరావు అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న, ఐఎఫ్టియు నాయకులు తోడేటి నాగేశ్వరరావు, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు నాయకులను అక్రమ అరెస్టులను చేయడం దుర్మార్గమని బేశరతుగా అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలపై పోరాడటానికి అలుపెరగని పోరాటం చేస్తున్నటువంటి న్యూ డెమోక్రసీ నాయకులను నిర్బంధించడం సరైన పద్ధతి కాదని తక్షణమే అరెస్టు చేసిన నాయకులను బెసరత్తు గా వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా పత్రికా ప్రకటనలో వారు అన్నారు

సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేద్దాం

- మండల కన్వీనర్ కేసుపాక

అశ్వారావుపేట నవంబర్12(విజయం న్యూస్): పోరాటాల పురిటిగడ్డ భద్రాచలంలో ఈ నెల 16, 17 తేదీ లలో జరుగనున్న సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని అశ్వారావుపేట సిఐటియు మండల కన్వీనర్ కేసుపాక నరసింహారావు ఆ సంఘం శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రజాసంఘాల కార్యా లయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులందరు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహ సభను జయ ప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కానించాలని పంచాయితి కార్మికులకు డ్రస్ కొడ్,మెడికల్ కిట్స్, సబ్బులు ఇవ్వాలని పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.గ్రామ పంచాయతీలలో బిల్ కలెక్టర్ లుగా పనిచేస్తున్న వారిని కారో బార్‌గా పదోన్నతి కల్పించాలని, కార్మికులకు ప్రమాద భీమా కల్పించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటప్పయ్య, నల్లబోతుల జ్యోతి, వేల్పుల ముత్తారావు, వేలేటి నాగభూషణం, ముసికి నాగేశ్వరావు, బానాల వరలక్ష్మి,టి.రాణి బి.లక్ష్మి ,అల్లాడి దీనమ్మ, కట్టా శ్రీనివాసరావు, కర్నాటి రాధ,భారతి,బి.దమయంతి అల్లాడి రూపమ్మ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ యూ 22వ ఖమ్మం జిల్లా
మహాసభలను జయప్రదం చేయండి

- సంఘం జిల్లా కార్యదర్శి వి.వెంకటేష్

(ఖమ్మం-విజయం న్యూస్): లివిద్యారంగ సమస్యలపై పోరాడుతున్న పీడీఎస్ యూ విద్యార్థులను చైతన్యం చేస్తూ, రాజకీయ, ఆర్థిక, సామజిక అభివృద్ధి కై పి. డి. యస్. యూ ఖమ్మం జిల్లా 22వ సభలను ఈ నెల 23వ తేదీన వైర నియోజకవర్గం లో నిర్వహస్తున్నట్లు పి. డి. యస్. యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వి.వెంకటేష్.. స్థానిక ఖమ్మం నగరంలో రమనర్శయ్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహించిన ముఖ్యుల సమావేశంలో పాల్గొని పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను సరుకుగా మార్చి పేదోడికి అందనివ్వకుండా చేస్తోందని మండిపడ్డారు. పాలకులు విద్యార్థులను విద్యకు దూరం చేసే ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు... విద్యార్థులకు అందించాల్సిన 33 వేల కోట్లు స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడమే కేసీఆర్ ప్రభుత్వ చేతకానితనా

నికి నిదర్శ నమన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి కార్పోరేట్ విద్యాసంస్థల ఫీజులు దండుకునే దిశగా పావులు కదుపుతున్నారు. గురుకుల పాఠశాల, జూనియర్ , డిగ్రీ, యూనివర్సిటీ ఒక్కోటిగా నిధుల కేటాయింపులు నిలిపివేసి ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రలు త్రిప్పికొట్టడం కోసం విద్యార్థులను పోరాటాలకు సన్న ద్ధం చేయడానికి, వారికి రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలపై తర్ఫీదునివ్వడానికి రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఎంపిక చేసిన డెలిగెట్స్ తో నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ జిల్లా నాయకులు లక్ష్మణ్, నగర నాయకులు సతీష్,కరుణ్ రాజేష్, పృథ్వి,రవి, గణేష్, శివ, మాల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

ఏన్కూరు, నవంబర్ 12(విజయం న్యూస్): వేరు కుళ్ళు తెగులుతో మిర్చికి నష్టం వాటిల్లిందని, నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవా లని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని రేపల్లెవాడ మేడిపల్లి గ్రామాల్లో మిర్చి పంటలను రైతు సంఘం బృందం పరిశీ లించింది. ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి నష్టపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గి కృష్ణ, లక్ష్మనాయక్, గుండా సత్యనారాయణ రెడ్డి, దొంతబోయిన నాగేశ్వరరావు, రామారావు, లెనిన్, రవి, ప్రసాద్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టుల్ని ఖండిస్తున్నాం

- సిపిఎం,సిపిఐ బూర్గంపాడు మండల నాయకుల్ని ముందస్తు అరెస్టు చేసిన పోలీస్‌లు

బూర్గంపహాడ్, నవంబర్ 12(విజయం న్యూస్): ముందస్తు అరెస్ట్ లు మోడీ పిరికి చర్యకి నిదర్శనం అని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. పేరాల శ్రీను మాట్లాడుతు తమను ముందస్తు అరెస్టు చేయడాన్ని వామపక్షాలు తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న సంపదని కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తున్న మోడీ తెలంగాణ రాష్ట్రంలో మునుగోడు ఎన్నికల్లో కమ్యూనిస్టులు సత్తా చూపించారని ఆ విషయం బిజెపికి మింగుడు పడక తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టులే ప్రత్యానయం అని భయంతో ముందస్తుగా నాయకుల్ని అరెస్టు చేపించటం పిరికి తనమని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ సంవత్సరం క్రితమే తెలంగాణ ప్రభుత్వం ఓపెనింగ్ చేశారని చెప్పిన ఎరువుల ఫ్యాక్టరీ పేరుతో తెలంగాణలోకి అడుగు పెట్టాలని ఉద్దేశంతో ఎరువుల ఫ్యాక్టరీ ఓపెనింగ్ పేరుతో కమ్యూనిసులని అరెస్టు చేపించి రావటం ఇది దారుణం అని అన్నారు.బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఇంత మట్టికి దాని మూసే లేదు అదే కాదు సంవత్సరంలో రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ ప్రభుత్వం చేతులెత్తేసింది ఇవాళ మత కులాలతో మతోన్మాదం ప్రజలపై వృద్ధి విధంగా కులాలు పేరుతోటి అధికారులకు వచ్చిన మోడీ ప్రభుత్వం ఈ రోజున సామాన్య ప్రజలు బతికే పరిస్థితి లేకుండా దారుణమైన

రేట్లు పెంచుతూ కార్పొరేట్ శక్తులకి కొమ్ముగాస్తున్న బిజెపి ప్రభుత్వం అందుకోసం ప్రజలందరూ మేధా వులు పండితులు ఈ దేశాన్ని కాపాడుకోవాలంటే సామాన్య ప్రజలు బతకాలంటే బిజెపి ప్రభుత్వాన్ని ఈ దేశంలో గాని రాష్ట్రాలలో కూడా లేకుండా ఇంటికి పంపించాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలు పైన ఉందని మతాలు ప్రజల పైన రుద్దుద్దని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి నాయకులు పేరాల శ్రీను,సిపిఎం మండల కమిటీ సభ్యులు రాయల వెంకటేశ్వర్లు,అరెస్టు చేసిన వారిలో ఉన్నారు బిజెపిని తీవ్రంగా ఖండిస్తూ వామపక్షాలు బిజెపికి సవాల్ గా ధీటుగా ఎదుర్కొంటామని అన్నారు.

విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషి మరువలేనిది

బూర్గంపహాడ్, నవంబర్ 12(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ బూర్గంపహాడ్ నందు ది 11- 11- 2022 న మౌలానా అబుల్ కలాం జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్య అతిథి జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత జడ్పిటిసి,కె డి.ఎం.డబ్ల్యు, ఒ.సంజీవరావు,ఎస్ కే సాధిక్ పాషా మండల మైనారిటీ ప్రెసిడెంట్, టిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు గోనెల నాని, షౌకత్ అలీ వార్డ్ మెంబర్,ముంతాజ్ ,దస్తగిరి ,ఆరిఫ్, షహబాజ్,పాఠశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా పూల మాల అలంకరించి గౌరవించారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ దేశంలో విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలాం విశేష కృషి చేశారని,బాలికల విద్య అవసరమని ముస్లిం బాలికలకు మైనారిటీ పాఠశాలలను ఏర్పరిచి ప్రభుత్వం వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతుందని ప్రసంగించారు.కెడి.ఎం. డబ్ల్యు,సంజీవరావు కలాం అందించిన విద్యా విలువలను నేటి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు మైనారిటీ పాఠశాలల వసతులను సద్వినియోగపరచుకోవాలని ప్రతి సంవత్సరం విద్యార్థులను చేర్పించాలని సూచించారు.బూర్గం పహాడ్ మండల మైనారిటీ అధ్యక్షులు సాదిక్ పాషా మాట్లాడుతూ మైనారిటీ బాల బాలికలు ఈ పాఠశాలల్లో ప్రవేశాన్ని పొంది మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గీత జ్యోతి మాట్లాడుతూ బాలికల యొక్క విద్యా ప్రాముఖ్యతను తెలియజేస్తూ దేశంలో విద్యాభివృద్ధికి కలాం ఎంతో కృషి చేశారని మౌలానా జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు తెలియజేస్తూ ఆయన జన్మదినాన్ని మైనారిటీల సంక్షేమ దినంగా మరియు జాతీయ విద్య దినోత్సవం గా జరుపుకుంటామని ఈ సందర్భంగా పాఠశాలల్లో గత మూడు రోజులుగా పలు పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థినిలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రధానం చేశారు.మైనారిటీ పాఠశాలల విజన్ మిషన్

తెలియజేశారు.

కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు మౌలానా చిత్రపట జ్ఞాపికను అందించి సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని,సాదిక్ పాషా మండల మైనారిటీ ప్రెసిడెంట్,షౌకత్ అలీ వార్డు మెంబర్, మస్జీద్ పెద్దలు ముంతాజ్, దస్తగిరి,ఆరిఫ్,షహబాజ్, భూ పల్లి నరసింహారావు,గంజి బాబు,తిరుపతి రావు జన విజ్ఞాన వేదిక ప్రెసిడెంట్ మరియు ఇస్లామిక్ ఆర్గనైజేషన్ మహిళలు శ్రీమతి రుబీనా, జరీనా పాల్గొన్నారని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి పి.వి.గీతా జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.

మేడం నాకు చదువుకోవాలని ఉంది... చదివించరూ....

మణుగూరు, నవంబర్ 12(విజయం న్యూస్): ఆదివాసి విద్యార్థిని అభ్యర్థనకు స్పందించిన లేడీస్ క్లబ్ సభ్యులు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్‌తో చదువుకు అంగీకారం సంతోషం వ్యక్తం చేసిన విద్యార్థిని నీలవేణి. నేను పదవ తరగతి వరకు చదువుకున్నాను అన్నింటా ఫస్ట్ కానీ తల్లిదండ్రుల అవగాహన రాహిత్యం పరీక్షలు రాయనీయలేదు

పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చారు.

నేను మొండి చేశాను నాకు చదువు తప్ప మరో లక్ష్యం లేదు డాక్టర్ కావాలని ఉంది .నాకు సహకారం అందించండి అంటూ మండల పరిధిలోని బుడగుల వలస గొత్తి కోయిల గ్రామానికి చెందిన పద్దం నీలవేణి ఏరియా సేవా అధ్యక్షు రాలు జి సునీత వెంకటేశ్వర్ రెడ్డిని లేడీస్ క్లబ్ కార్యదర్శి డి అనిత ని వేడుకుంది. శనివారం నాడు సింగరేణి ఆధ్వర్యంలో బుగ్గ గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరానికి గ్రామస్తులతో పాటు కార్యక్రమానికి కాలినడకన బుగ్గ గ్రామానికి తరలివచ్చిన నీలవేణి అధికారుల సతీమణులను కలిసి చదువుపై తనకున్న అమితమైన ఆసక్తిని వ్యక్తికరించింది తల్లిదండ్రుల అమాయకత్వాన్ని కూడా వారు దృష్టికి తీసుకురాగా స్పందించిన ఇరువురు తోపాటు లేడీస్ క్లబ్ సభ్యులు నీలవేణి చదువుకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా తల్లిదండ్రులు మంగయ్య దేవిలకు కౌన్సిలింగ్ నిర్వహించి ఒప్పించారు ప్రైవేటుగా టెన్త్ ఎగ్జామ్‌కు సిద్ధం కమ్మని ఆమె చదువుకు తాము ఆర్థి కంగా హార్దికంగా అండగా ఉంటామని గ్రామస్తుల సమక్షంలో లేడీస్ క్లబ్ సభ్యులు హామీ ఇచ్చారు, దీంతో విద్యార్థిని నేలవేణి సంతోషానికి హద్దులే లేకుండా పోయాయి, ఏరియా లేడీస్ ల ఆధ్వర్యంలో ఇప్పటికే వలస గొత్తి కోయల గ్రామాలలో సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు, అశ్వా పురం ఆరిఫా అండ్ రోష్ని ప్రతి నెల నిత్యవసర వస్తువులు అంద జేయటంతో పాటు స్థానిక సంతోష్ నగర్ బాల వెలుగు, పెద్దిపల్లి బాల వెలుగు,రేగుల గండి విద్యార్థిని విద్యార్థుల విద్యాభ్యాసానికి అన్ని విధాల ప్రోత్సహించడం ఇటీవల అగ్ని ఘోర ప్రమాదానికి దారి అయి సర్వం కోల్పోయిన ములుగు మండలం శెనగకుంట గ్రామానికి 40 వేల రూపాయల సామాగ్రిని తక్షణమే అందించడంతోపాటు శనివారం నాడు కూడా బుగ్గ ఖమ్మం తోపు బుడుగుల మల్లెతోగు గ్రామాల వలస గుత్తి కోయలకు గిరిజనులకు భారీ ఎత్తున దుప్పట్లు దుస్తులను అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు, ఇంతకు ముందు ఏరియా సేవా అధ్యక్షురాలు జక్కం వాణి రమేష్ ప్రస్తుత అధ్యక్షురాలు జీ సునీత వెంకటేశ్వర్ రెడ్డి తమను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని తమ కుటుంబ సభ్యుల ప్రోత్సాహం కూడా మరువలేనిదని లేడీస్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి డి అనిత లలిత్ కుమార్, సభ్యులు స్వర్ణ శ్రీనివాస్, అనురాధ వీరభద్రుడు, అఫ్రోజ్ నజీర్, అపర్ణ మధుబాబు, లక్ష్మి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలతో పాటు దివ్యాంగులను సైతం
మోసం చేయడం కెసిఆర్ నైజం: ఎడవల్లి కృష్ణ

- టీవీపీఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగ సంకల్ప దీక్ష కరపత్ర ఆవిష్కరణ..

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 12 (విజయం న్యూస్): తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం (టివి పిఎస్) ఆధ్వర్యంలో ఈనెల 15వ తారీఖున కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ అడ్డాలో నిర్వహించనున్న దివ్యాంగ సంకల్ప దీక్ష(నిరాహారదీక్ష) కరపత్రాన్ని శనివారం, టిపిసిసి సభ్యులు ఎడవల్లి కృష్ణ, ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల హక్కులను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని, ముఖ్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలతో పాటు దివ్యాంగులను సైతం మోసం చేస్తుందని, దివ్యాంగులు ఉద్యోగావకాశాలు, ఉపాధిలో అనేక సమస్యతో బాధపడుతున్నారు, దివ్యాంగులు తమ డిమాండ్ల సాధనకై రోడ్డెక్కే దుస్థితి కల్పించిన టిఆర్ఎస్ ప్రభుత్వం సిగ్గుపడాలని,కాంగ్రెస్ ప్రభుత్వంలో దివ్యాంగులందరికీ పింఛన్ అందిస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వివిధ రకాల కారణాలతో ఉన్న పింఛన్లను తొలగించి సగం మందికి మాత్రమే ఆసరా పెన్షన్ ఇస్తుందని, వాటిని కూడా రెండు నెలలుగా దివ్యాంగులకు, వృద్ధులకు అందించలేని ప్రభుత్వం టిఆర్ఎస్

ప్రభుత్వం అని అన్నారు. ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ పింఛన్లు పంచుతూ ఎన్నిక లేని ప్రాంతాలలో పింఛన్లు పంపిణీ చేయకుండా అందర్నీ ఇబ్బందులు గురి చేయటం సరైన చర్య కాదని అన్నారు. ఈ నెల 15న కొత్తగూడెంలో దివ్యాంగుల చేపట్టిన దివ్యాంగ సంకల్ప దీక్షకు రాజకీయ పార్టీలకుఅతీతంగా మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో టివిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు విజేఏసి చైర్మన్ సతీష్ గుండవునేని, మండల అధ్యక్షులు అబ్దుల్ నయీమ్, శ్రీను, అజారుద్దీన్, అల్తాఫ్, రవి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

నలగాటి వెంకయ్య ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు సాగర్

కూసుమంచి నవంబర్ 12(విజయం న్యూస్): సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా డివిజన్ కమిటీ సభ్యులు నలగాటి వెంకయ్య మూడో వర్ధంతి సందర్భంగా శనివారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్రంలో నల్లగాటి ప్రసన్న రాజు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి నిర్వహించారు.ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు సాగర్, జిల్లా నాయకులు సురేష్ ,కొమ్ము రోశయ్య, స్థానిక సర్పంచ్ చెన్న మోహన్, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సందర్భంగా ప్రసన్న రాజు మాట్లాడుతూ వెంకయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్,స్థానిక సర్పంచ్ చెన్నా మోహన్, ఎంపిటిసి మాదాసు ఉపేందర్, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము రోశయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కనకం మైసయ్య, కామ్రేడ్ నలగాటి వెంకయ్య కుమారులు వీరేందర్, సురేందర్, రవీందర్, కుటుంబ సభ్యులు రాజేష్ రాజు నవీన్ నల్లగాటి బాలయ్య, నాయకులు, కార్యకర్తలు, మహిళలు,అభిమానులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
జిల్లా అనుబంధం

కూనంనేని సాంబశివరావు అరెస్టును నిరసిస్తూ సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన

కల్లూరు నవంబర్12 (విజయం న్యూస్): అక్రమ అరెస్టులకు నిరసనగా కల్లూరు రాష్ట్రీ య రహదారిపై సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్య క్షులు వేము రాంబాబు మాట్లాడుతూ!నరేంద్ర మోడీ హామీలు ఇవ్వడమే తప్ప అమలు లేదని మోడీ ప్రభుత్వ తీరును మేధావులు సామాజి క కార్యకర్తలు తప్పు పడుతున్నారని అన్నారు.దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని బడా పెట్టుబడుదారులకు తాకట్టు పెడుతు న్నారని ప్రభుత్వ రంగ సంస్థల వ్యతిరేకి కార్మి క,కర్షక,వ్యతిరేకి నరేంద్ర మోడీ అని అన్నారు. పెట్టుబడుదారుల ముద్దుబిడ్డ నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ నినదించారు.తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వివరిస్తూనే రాష్ట్ర విభజన హామీలతోపాటు అమలుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు,ఏఐటీయూసీ మండల కార్యదర్శి కొత్తపల్లి వెంకటనారాయణ, దర్జీల సంఘ నాయకులు హరీష్ తదితరు లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బోన్ టీబీతో
బాధపడుతున్న భవాని

- ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు...

బూర్గంపహాడ్, నవంబర్ 12 (విజయం న్యూస్): స్థానిక మండల పరిధిలోని సోంపల్లి గ్రామానికి చెందిన బాధితురాలు నడిపింటి భవాని గత నాలుగు సంవత్సరాలుగా బోన్ టీబీతో మంచం

పట్టింది. ఆమె తల్లి అలివేలు, ఆమెకి ఇద్దరు ఆడ పిల్లలు. పెద్ద అమ్మాయికి ఆరు సంవత్సరాలు, రెండవ అమ్మాయికి నాలుగు సంవత్సరాలు, వీళ్ళిద్దరి ఆలనా పాలన చూసుకోవలసిన సమయంలో భవాని మంచానికే పరిమితమైంది. భవాని వీరిది నిరుపేద కుటుంబం రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. చదువు కోవాల్సిన వయసులో చిన్న పిల్లలు ఇద్దరు తల్లి కి తోడుగా ఉంటున్నారు. మా అమ్మకు మెరుగైన వైద్యం అందించండని దాతలను వేడుకుంటున్నారు. విధి వీరి కుటుంబాన్ని వెక్కిరించినట్టుగా చిన్నాభిన్నం చేసింది. 30 సంవత్సరాలు కూడా నిండని భవాని దిక్కుతోచని స్థితిలో ఉన్నది. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి మెరుగైన వైద్యం అందించి ఆర్థికంగా ఆదుకునే ఆపన్నహస్తం కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నది. ప్రైవేటు వైద్యం చేయించుకోలేని స్థితిలో ఈ కుటుంబం ఉన్నది. దాతలు పెద్ద మనసు చేసుకొని ఆర్థికంగా ఆదుకోవాలని తల్లి అలివేలు, బాధితురాలు భవానీ, తన ఇద్దరు కుమార్తెలు ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. సహాయం చేయదలచుకున్న వారు 6302372940, 9573594894 ఈ నెంబర్లకు ఫోన్ పే లేదా జి పే చేయగలరు

శ్రీచైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులకు
నాసా కిట్లు పంపిణి

(ఖమ్మం-విజయం న్యూస్): ఖమ్మం జిల్లా స్థానిక మామిల్లగూడెం శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలోని విద్యార్థులకు శనివారం నాసా (నేషనల్ అరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్)కిట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు రాధాకృష్ణ (సైన్స్

డిపార్ట్మెంట్) మాట్లాడుతూ నాసా అంతరిక్ష పరిశోధన పోటీల్లో ఈ కిట్స్ ఉపయోగపడతాయన్నారు.

పిల్లలందరూ స్వతహాగా ప్రదర్శన ఆకృతాలను తయారు చేయాలని వారు సూచించారు శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఉపాధ్యాయులచే గొప్ప విద్య బోధన అందించడం ద్వారా ఇది సాధ్యం కావడం ఇది శుభ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్, అకాడమిక్ కోఆర్డినేటర్ నాగేంద్ర, ప్రిన్సిపల్ నీరజ, ఆర్ఐ జయప్రకాష్, డీన్ రామకృష్ణ, అఖిల్ రాజ్ సైన్స్ డిపార్ట్మెంట్ తదితర ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

నేడు జిల్లాలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

ఖమ్మం: తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా మధిర, ఎర్రు పాలెం, చింతకాని, ఖమ్మం, నేలకొండపల్లి మండలాల్లోని పలు గ్రామాలను సందర్శిస్తారన్నారు. ఆయా గ్రామాల్లో జరిగే శుభ కార్యక్రమాలు, వనభోజన మహోత్సవాలతో పాటు పలు కుటుంబాలను పరామర్శిస్తారని తెలిపారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

విశ్వహిందూ పరిషత్
సభ్యత్వ నమోదు కార్యక్రమం

- సభ్యత్వ రశీదు పొందుతున్న మాజేటి రామకృష్ణ,లావణ్య దంపతులు

బూర్గంపహాడ్, నవంబర్ 12(విజయం న్యూస్): భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ ఓరుగంటి సురేష్ కుమార్ తెలంగాణ రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ అర్చక పురోహిత ప్రముక్ ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం శనివారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో కొనసాగింది .ఈ కార్యక్రమంలో శ్రీ సీతారాముల వారి వీర భక్తుడు అయిన బూర్గంపహాడ్ గ్రామని వాసి సీతారామ జిరాక్స్ సెంటర్



యజమాని అయిన మాజేటి రామకృష్ణ,లావణ్య దంపతులు సభ్యత్వం నమోదు చేయించుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అర్చకులు ఓరుగంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాల విషయంలో సూటిగా సమాధానం ఇచ్చే నిజమైన హిందూ రామాభిమాని మాజేటి రామకృష్ణ తో అట్టి కార్యక్రమం ప్రారంభించడం మంచి శుభసూచకం అని ఆనందం వ్యక్తం చేశారు,విశ్వ పరిషత్ సభ్యత్వం ప్రజలు నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో దుర్గ వాహిని ప్రకండ సంఘటన కార్యదర్శి చెక్కా కల్యాణి, మండల సహా సంయోజక దుర్గా వాహిని కార్యకర్త కొరవురి మానస,సభ్యురాలు చింత గౌతమి వారి దుర్గావాహిని బృందం పాల్గొన్నారు.

ప్రైవేటు విద్యాసంస్థల
అధిక ఫీజులు అరికట్టాలి..!

- విద్యా హక్కు చట్టం 2009ను పకడ్బందీగా అమలు చేయాలి..!
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 12 (విజయం న్యూస్): ప్రైవేటు విద్యా సంస్థల్లో నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని,విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం విద్యార్థినీ, విద్యార్థులకు 25శాతం మందికి ఉచిత విద్యాను అందించే నిబంధనను పటిష్టంగా అమలు జరిగేలా చూడాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పట్టణం

లోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో విద్యాసంస్థలు రెచ్చిపోయి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతీ విద్యాసంస్థలో ఫీజులకు సంబంధించిన వివరాలు నోటీస్ బోర్డులో పెట్టాలని అదేవిధంగా విద్యాహక్కు చట్టం ద్వారా ఎంతమంది విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నారో వారి వివరాలను కూడా నోటీసు బోర్డులో పెట్టాలని,ప్రతీ తరగతిలో ఎంతమంది విద్యార్థినీ,విద్యార్థులు,ఎన్ని సెక్షన్లు ఉన్నాయో అందులో ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఓసి ల వివరాలు తెలియజేయాలని డిమాండ్ చేశారు.సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకొని వాటి గుర్తింపు రద్దు చేయాలని లేనియెడల భవిష్యత్తులో పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాగుల రవికుమార్,చేనిగారపు నిరంజన్ కుమార్,వంగా రవిశంకర్,పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

గణేశుపాడులో ఎంపీ నామ పరామర్శలు

ఖమ్మం, నవంబర్ 12: టీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం పెనుబల్లి మండలం గణేశుపాడు గ్రామాన్ని సందర్శించి, లగడపాటి శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించారు. శ్రీనివాసరావు తల్లి సావిత్రమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.సావిత్రమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని నామ ప్రార్థించారు. అనంతరం లంకా శేషయ్య బంజర లో ఏరువ నర్సింహారావు కుటుంబాన్ని కూడా పరామర్శించి, సంతాపం తెలిపారు. నర్సింహారావు భార్య కమలమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు కనగల వెంకట్రావు, కార్యదర్శి భూక్యా ప్రసాద్, ఎంపీపీ సలహాదారు లక్కినేని వినీత్,

వైస్ ఎంపీపీ నరుకుళ్ల సత్యనారాయణ, ఎంపీటీసీ రావూరి రత్నకుమారి, మండల కో ఆప్షన్ గౌస్,సర్పంచులు గోదా చెన్నారావు, పెనుబల్లి సర్పంచ్ తావుర్యా నాయక్ , ముత్తగూడెం సర్పంచ్ టి. నాగదాస్, నాయకులు మోర%శీ%పూడి బాబూరావు, చీకటి రామారావు, బెల్లంకొండ చలపతిరావు, కోమటి ప్రసాద్, కె. ప్రభాకర్, శంకర్ రెడ్డి ,నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు,రేగళ్ల కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మోడీ పర్యటన వ్యతిరేకిస్తూ సిపిఎం, సిపిఐ ధర్నా

- కూసుమంచిలో ర్యాలీ, రాస్తారోకో, బిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాలు
- హామీలు అమలు చేయకపోతే ఆందోళనలు తప్పవు
- సిపిఎం, సిపిఐ జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్, నండ్ర ప్రసాద్, గుండెపంగు మల్లేష్, కొమ్ము శ్రీను, గుడవర్తి నాగేశ్వరరావు

కూసుమంచి, నవంబర్ 12: మోడీ దేశ ప్రజలకు ఇచ్చిన హామీలు, విభజన సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఆందోళనలు తప్పవని భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్(మార్క్సిస్ట్), భారత కమ్యూనిస్టు పార్టీ ల జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్,గుండెపంగు మల్లేష్ అన్నారు. స్థానిక కూసుమంచిలో సిపిఎం సిపిఐ రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా మోడీ తెలంగాణ పర్యటనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా సిపిఎం పార్టీ కార్యాలయం నుంచి కూసుమంచి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎడవెల్లి రమణారెడ్డి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి భూక్య నరసింహ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, నండ్ర ప్రసాద్, సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్ లు మాట్లాడుతూ మోడీ బిజెపి అధికారం రాకముందు దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, తెలంగాణ రాష్ట్ర విభజన

సందర్భంగా ఇచ్చిన హామీలను కూడా గాలికి వదిలేసారని హామీలన్నీ నెరవేర్చకుండా అభివృద్ధి పేరుతో తెలంగాణలో అడుగు పెడితే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. విద్యార్థి యువజన, రైతులు కూలీలు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఆ ప్రజల సమస్యలు పరిష్కారం చేయకుండా మతం మతోన్మాదం పేరుతో రాజకీయాలు చేస్తూ , ప్రజాస్వామ్యాన్ని కూలీ చేస్తున్న ఈ కాషాయ రాజకీయాలను సహించేది లేదని వారు అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఆందోళనలు తప్పు అని వారి సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఊరడి సుదర్శన్ రెడ్డి, కె.వి.రెడ్డి, తోటకూరి రాజు, శీలం గురుమూర్తి, మల్లెల సన్మంతరావు,గంగాధర్,అంగిరేకుల నరసయ్య, మూడు గన్యా నాయక్, పెరుమలపల్లి మోహన్ రావు, నాగేశ్వరరావు, పొన్నెకంటి సంగయ్య, తుల్లూరి నాగేశ్వరరావు, వశపొంగు వీరన్న, రత్న కిషోర్, బాబు సిపిఐ నాయకులు జిల్లా లాలు, జిల్లా శంకర్, తారావత్ సురేందర్, దారావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మోడీ గోబ్యాక్..! గోబ్యాక్..!!

- జాతిని మోసం చేస్తున్న నరేంద్ర మోడీ
- సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం
- ముందస్తు అక్రమ అరెస్టులకు ఖండన
- సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, పోటు ప్రసాద్

ఖమ్మం, నవంబర్ 12(విజయం న్యూస్): విభజన చట్టాన్ని తుంగలో తొక్కి తెలంగాణకు అన్యాయం చేయడంతోపాటు కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతున్న ప్రధాని మోడీకి తెలంగాణ రాష్ట్రంలో పర్యటించే హక్కు లేదని, తక్షణమే తన పర్యటనను రద్దుచేసుకొని వెనక్కి వెళ్ళాలని సిపిఎం, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, పోటు ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. శనివారం మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో ఖమ్మం పాత బస్టాండు సెంటర్ వద్ద మోడీ దిష్టిబొమ్మ దగ్ధం, ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు,పోటు ప్రసాద్ లు మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం దేశ ప్రజల కోసం కాకుండా అదానీ, అంబానీ లాంటి కుబేరుల కోసం పని చేస్తున్నారని వారు విమర్శించారు. విభజన చట్టంలోని బయ్యారం ఉక్కు పరిశ్రమ, ఖాజీపేట రైల్వే ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్శిటీ ఏర్పాటుపై నిర్లక్ష్యం చేస్తూ తెలంగాణ పట్ల వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు.

ఓవైపు ప్రభుత్వరంగ సంస్థలను అదానీ, అంబానీలకు ధారాదత్తం చేస్తూ మరో పక్క రామగుండం ఎరువుల కర్మాగారాన్ని జాతికి అంకితం చేస్తున్నామని చెప్పటం తెలంగాణ ప్రజలను మభ్యపెట్టే కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ యిచ్చి లక్షలాది మంది ఉద్యోగులను, కార్మికులను రోడ్డు పాలు చేస్తున్నారని, కార్మికవర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చే చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ప్రధాని అయిన మోడీ ఆ రాజ్యాంగాన్నే మార్చే ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముతూ ప్రభుత్వాన్ని కార్పొరేట్స్ చేతుల్లో పెడుతున్నారని విమర్శించారు. 2021 సం.లో పున: ప్రారంభమై లాభాల్లో నడుస్తున్న రామగుండం ఫెర్టిలైజర్స్ ఎరువుల కంపెనీని యిప్పుడు జాతికి అంకితం యివ్వడం ఏమిటి అని అన్నారు. దీన్ని కూడా తన యిద్దరు గుజరాత్ మిత్రులకు అప్పజెప్పటం కోసమే అని విమర్శించారు. 8 ఏండ్ల కాలంలో

తెలంగాణ రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం చేసిందేమీ లేదని, వివక్షతతో రాష్ట్రాన్ని దివాళా తీయించే చర్యలకు పూనుకుంటున్నారని విమర్శించారు. పేద ప్రజల కార్మిక, కర్షకుల నినాదమే మోడీ గోబ్యాక్ అని వారు అన్నారు.

మోడీ పర్యటన సందర్భంగా పోలీసులు సిపిఎం, సిపిఐ జిల్లా నాయకులతో పాటు జిల్లా ప్రజా సంఘాల నాయకులను కూడా అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నున్నా నాగేశ్వరరావు, పోటు ప్రసాద్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, వై.విక్రం, యర్రా శ్రీనివాసరావు, జబ్బార్, నవీన్‌రెడ్డి, పి.రమ్య, భూక్యా శ్రీనివాస్, ఎస్.కె.మీరా, మధు, ప్రవీణ్, సిపిఐ జిల్లా నాయకులు ఎస్.కె.జానిమియా, పోటు కళావతి, కొండపర్తి గోవిందరావు, తాటి వెంకటేశ్వరరావు, సిద్దినేని కరుణకుమార్, 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ, తోట రామాంజనేయులు, గాదె లక్ష్మినారాయణ, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాస్, తాటి నిర్మల, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ నామ విస్తృత పర్యటన

- సత్తుపల్లి, వేంసూర్, పెనుబల్లిలో పరామర్శలు

ఖమ్మం, నవంబర్ 12(విజయం న్యూస్): టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం వేంసూర్, సత్తుపల్లి, పెనుబల్లి, తల్లాడ తదితర మండలాల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులతో కలసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నామ సత్తుపల్లి పట్టణంలో పలు కుటుంబాలను పరామర్శించారు. వేల్పుల ప్రసాద్ తండ్రి ఇసాక్ ఇటీవల మృతి చెందారు. వారి

కుటుంబాన్ని, దామెర రమేష్, తల్లి దామెర చంద్రావతమ్మ, ఇటీవల చనిపోయారు. వారి కుటుంబాన్ని, ఫయాజ్ కుటుంబాన్ని, కౌన్సిలర్ విజయనిర్మల మామ, అమరవరపు కృష్ణారావు తండ్రి పుల్లయ్య ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని ఎంపీ నామ పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన మహ్మద్ మిస్కింబి కుటుంబాన్ని కూడా నామ పరామర్శించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, డాక్టర్ కూసుంపూడి నర్సింహారావు, మున్సిపల్ ఛైర్మన్ కూసుంపూడి మహేష్ ,జెట్పీటీసీ కూసుంపూడి రామారావు, వేంసూర్ మండల రైతు బంధు అధ్యక్షులు వి. జగన్మోహన్ రావు , డీసీసీబీ డైరెక్టర్ చల్లగళ్ళ కృష్ణయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, కౌన్సిలర్లు చాంద్ పాషా, గఫార్, కంటే అప్పారావు, షేక్ నాగులమీరా, అద్దంకి అనిల్, దేవరపల్లి ప్రవీణ్, మారుతి సూరిబాబు, గుండ్ర రఘు, పార్టీ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు వల్లభనేని పవన్,మల్లూరి అంకం రాజు, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాపకు నామ ఆశీస్సులు

సత్తుపల్లి అంబేద్కర్ నగర్ మూడో వార్డుకు చెందిన జొన్నలగడ్డ శ్రీను ఇంటిని ఎంపీ నామ సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీను కుమారుడు శౌరీష్ అన్నప్రసన ను పురస్కరించుకుని నామ బాబును ఎత్తుకుని, ముద్దాడి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని, బాబుకు ఆశీస్సులు అందజేశారు.

వేంసూర్‌లో పరామర్శలు

ఈ సందర్భంగా కందుకూరులో గొర్ల సత్యనారాయణ రెడ్డి

(బుల్లిబాబు) కుటుంబాన్ని నామ పరామర్శించారు.ఇటీవల సత్యనారాయణ రెడ్డి ఆనారోగ్యంతో మృతి చెందారు. అడసర్ల పాడులో ఒగ్గు కరుణాకర్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి ఇటీవల చనిపోయారు.వారి కుటుంబాన్ని, ఒకటో వార్డ్ నెంబర్ కుంచాల యాదగిరి కుటుంబాలను ఎంపీ నామ పరామర్శించారు.ఈ కార్యక్రమాల్లో రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర రావు, డాక్టర్ కూసంపూడి నర్సింహారావు, స్థానిక ప్రముఖులు గొర్ల సంజీవరెడ్డి, వి. జగన్మోహన్ రావు, కంటే వెంకటేశ్వరరావు , కూరపాటి నాని, దాసరి ప్రభాకర్ రెడ్డి ,కూరపాటి చెన్నారావు, సర్పంచ్ లు బూరుగు నాగేశ్వరరావు, నందిపాటి వేణుగోపాల్ రెడ్డి, షేక్ నాగులమీరా, వెంకటేశ్వరరావు, కుక్కపల్లి సుధాకర్ తో పాటు నాయకులు జి. ప్రభాకర్ రెడ్డి , దొడ్డా వెంకట కృష్ణారెడ్డి, తుంబూరు వెంకట రెడ్డి , ఉపేందర్ రెడ్డి, గొర్ల వెంకటప్పా రెడ్డి, ఎం. సురేష్, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, పాల్గొనగా, అడసర్లపాడులో జరిగిన కార్యక్రమంలో జెట్పీటీసీ సురేష్ సుమలత , స్థానిక ప్రముఖులు పుచ్చకాయల లక్ష్మీ శంకర్ రెడ్డి,కోటమర్తి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 14న ఖమ్మంలో మంత్రుల పర్యటన

- ఖమ్మంలోని వేర్ హౌసింగ్ గోడౌన్ ప్రారంభించనున్న మంత్రులు సింగిరెడ్డి, పువ్వాడ..
- 20వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం.. రూ.14.90కోట్లతో నిర్మాణం.
- ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు..

(రఘునాథపాలెం-విజయం న్యూస్): ఈనెల 14న రాష్ట్ర మంత్రులు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఖమ్మం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. రఘునాథపాలెం మండలం జింకల తండాలో రూ.14.90 కోట్లతో 20వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో నూతనంగా నిర్మించిన వేరే హౌసింగ్ గోడౌన్ ను ఈ నెల 14వ తేదీన మధ్యాహ్నం 3గంటలకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కలిసి ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆయా ప్రారంభోత్సవం, సభా ఏర్పాట్లను మండల నాయకులు శనివారం ఉదయం పరిశీలించారు. నాయకులు అజ్మీరా వీరు నాయక్, మద్దినేని వెంకటరమణ, కుర్రా భాస్కర్ రావు, మందడపు నర్సింహరావు, మంత్రి పీఏ సీహెచ్ రవి కిరణ్, పిన్ని కోటేశ్వరరావు, గుడిపుడి రామారావు తదితరులు ఉన్నారు.

ఫిట్‌నెస్‌తో ఉంటేనే విజయావకాశాలు

- ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు ప్రిపేర్ అవుతున్న వారికి అవగాహన కల్పిస్తున్న టూటౌన్ సీఐ , టాపిక్ సీఐ

(ఖమ్మం-విజయం న్యూస్): గ్లోబల్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ వరి కూటి మోహన్ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిలీజ్ చేసిన కానిస్టేబుల్, ఎస్సై ప్రిలిమ్స్‌లో క్వాలిఫై అయినా విద్యార్థిని, విద్యార్థులకు కొత్తగా వచ్చిన గ్రౌండ్ ఈవెంట్స్ రూల్స్ అమల్లో అవగాహన కోసం ఉదయం 9 గంటలకు సర్దార్ పటేల్ స్టేడియంలో సెన్సార్ టైమింగ్స్ టైపులో ఉపయోగించే విధంగా గ్రౌండ్ టెస్టుల్ని గ్లోబల్ ఇన్స్టిట్యూట్‌కి వచ్చే స్టూడెంట్స్‌కి టెస్టులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని టూటౌన్ సీఐ శ్రీధర్ గౌడ్ వచ్చి ప్రారంభించారు. ఈ టెస్టులకు గాను ఐదు జిల్లాలు ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం ములుగు,

నల్గొండ, సూర్యపేట జిల్లాల నుంచి దాదాపు 200 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. వీళ్లల్లో అమ్మాయిల్లో బెస్ట్ టైమింగా 3.13 మినిట్స్ లో టాప్ గా చేసిన ములుగు జిల్లా విద్యార్థిని సృజనాను కోచ్ త్రినాధుని మరియు డైరెక్టర్ మోహన్, సీఐ లు అంజలి, శ్రీధర్, గోపీ అభినందించారు. వీళ్ళందరూ ట్రిక్స్‌ను ఏ విధంగా నేర్చుకోవాలో ఇంకా టైమింగ్స్ తీయాలనే కార్యక్రమాన్ని అందరూ వాళ్ళకి మెలుకులు తెలియజేయడం జరిగింది. ఎనర్జీని వేస్ట్ చేయకుండా స్టార్టింగ్ ఏ ఎనర్జీతో మొదలు పెట్టారో లాస్ట్ వరకు ఆ ఎనర్జీని కొనసాగించాలని దానికోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార అలవాట్లు గురించి వివరించారు. దేనికి అదేరా పడకుండా సంకల్పంతో మరియు ఆత్మవిశ్వాసంతో ప్రయత్నించాలని సూచించారు. ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు ప్రిపేర్ అయ్యేవారకి మోస్ట్ ఇంపార్టెంట్ బాడీ ఫిట్నెస్, దాని కోసం టైం మెయింటినెన్స్, ఫుడ్ మెయింటినెన్స్ తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు .

ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి

- టి.ఆర్.టి.యఫ్. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధరావత్ రాములు

(ఖమ్మం-విజయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి.ఆర్.టి.యఫ్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధరావత్. రాములు డిమాండ్ చేసిన్నారు. ఖమ్మంలో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశములో ధరావత్. రాములు మాట్లాడుతూ 4 సంవత్సరాల నుండి ఉపాధ్యాయుల బదిలీలు , 7 సంవత్సరాల నుండి ఉపాధ్యాయు లకు పదోన్నతులు లేకపోవడం వల్లన అనేక పాఠశాలలో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత వున్నది. అలాగే పెండింగ్లో యుఃశ్రీ 3 డిలు (కరువు భత్యం) ప్రకటించాలని, ఉపాధ్యాయులు యున్న పాఠశాలల్లో వెంటనే విద్యావాలంటీర్లను నియామకం చేయాలని, పెండింగ్లో యున్న ఉపాధ్యాయుల అన్ని రకాల (జీ.పి.యఫ్ మెడికల్ రియంబర్స్ మెంట్, టి.యస్.జీ.యల్.ఐ లోన్స్) బిల్లులను వెంటనే మంజూరు చేయాలని , ఉద్యోగులకు ఉపాధ్యాయులకు వేతనాలు మొదటి తేదినే చెల్లించాలని

కోరిన్నారు. 2022 -23 ; 2023-24 విద్యా సంవత్సరాలకు గాను ఖమ్మం జిల్లా నూతన కమిటిని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధరావత్ రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవికిరణ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సత్తుపల్లి నియోజకవర్గంలో
మాజీ మంత్రి సంబానీ పర్యటన

సత్తుపల్లి నవంబర్ 12 (విజయం న్యూస్): సత్తుపల్లి పట్టణంలోని వెంకటేశ్వర టాకీస్ రోడ్డులో ఇటీవల మరణించిన కాంగ్రెస్ నాయకులు అంబరవరపు పుల్లయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మంత్రివర్యులు, సంభాని చంద్రశేఖర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ టిపిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, సత్తుపల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొర్రపాటి సాల్మన్ రాజు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు,కల్లూరు మండల

అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, రామిశెట్టి మనోహర్ నాయుడు,పెనుబల్లి మండల అధ్యక్షులు చెలికాని రాజబాబు,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ కొండూరు కిరణ్,వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ,పుచ్చకాయల సోమిరెడ్డి, తోట రాజేష్ ,వడ్లమూడి కృష్ణయ్య,పెద్దిరా జు,పొట్లపల్లి వెంకటేశ్వరరావు,గోగినేని రమేష్,మేకతొట్టి కాంతయ్య,రాయల కోటేశ్వరరావు,జొన్నలగడ్డ శ్రీనివాస్, రహింతుల్లా, అబ్బులు, పోతురాజు నరేంద్ర, గుంటూరు శివశంకర్ రావు, సందీప్, గోపాల రావు, రాధా ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.